



రామాయణం


విచారణ

108 నామాల్లో సంపూర్ణ రామాయణం








సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజీ
గురు గౌతమ బుద్ధ
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు త్రైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస, అమ్మ శారదాదేవి
గురు వివేకానంద
గురు సాయి బాబా
గురు అరబిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళస్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

నన్ను "నేను" తెలుసుకోవటానికి

నన్ను "నేను" మార్చుకోవటానికి

నన్ను "నేను" చేరుకోవటానికి

మరియు అత్యుత్తమ జీవన విధానానికి

కావలసిన భక్తి,జ్ఞాన,కర్మ,ధర్మ సమాచారం ఒకేచోట తెలుగులో ఉచితంగా!

సాధారణంగా వేదాంతం తెలుసుకోవాలనే కోరిక వుంటుంది, కాని గ్రంధాలు అందుబాటులో లేవు. ఇంకొకరి దగ్గర గ్రంధాలు వుంటాయి, కాని జిజ్ఞాసువులకి ఎక్కడ ఉన్నవో తెలియదు. అలాగే కొన్ని లైబ్రరీ లో కొన్ని రకాల పుస్తకాలు మాత్రమే లభ్యం అవుతున్నాయి. కనుక తమవంతుగా భక్తి,జ్ఞాన ప్రచారార్ధం మహానుభావులైన **మోహన్ పబ్లికేషన్స్** వెబ్ సైట్ వారు ఉచితంగా విలువైన గ్రంధాలను ఆన్ లైన్ ద్వారా eBOOK(PDF) రూపంలో అందిస్తున్నారు. వారు చేస్తున్న జ్ఞాన యజ్ఞానికి సాయి రామ్ కూడా తమవంతుగా సహాయం చేసే కార్యక్రమంలో భాగంగా వారి గ్రంధాలను సాయి రామ్ ద్వారా కూడా అందచేస్తున్నాము, ఇందుకు మేము వారికి కృతజ్ఞత తెలియచేసుకుంటున్నాము. కనుక ప్రతి ఒక్కరు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరు. ఇందుకు సహాయం చేసిన ఆర్కైవ్ వెబ్ సైట్(https://archive.org), గూగుల్ వెబ్ సైట్(https://www.google.co.in),మైక్రోసాఫ్ట్ సైట్(http://www.microsoft.com) వారికి కూడా మేము ఋణపడివున్నాము. సాయి రామ్ సేవక బృందం కోరుకొనేది ఒక్కటే, ప్రతి ఇల్లు ఆధ్యాత్మిక జ్ఞాన గ్రంధాలతో నిండిపోవాలన్నదే మా కోరిక.

ఈ గ్రంధాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) **మోహన్ పబ్లికేషన్స్** వారి వెబ్ సైట్: http://www.mohanpublications.com/
2) సాయి రామ్ వెబ్ సైట్: http://www.sairealattitudemanagement.org
3) సాయి రామ్ గూగుల్ సైట్: https://sites.google.com/site/sairealattitudemanagement
4) ఆర్కైవ్ వెబ్ సైట్: https://archive.org/details/SaiRealAttitudeManagement

ఈ జ్ఞాన యజ్ఞం పై గల సలహాలు,సూచనలకు సాయి రామ్ సేవక బృందాన్ని
సంప్రదించుటకు: sairealattitudemgt@gmail.com
సాయి రామ్ భక్తి,జ్ఞాన సమాచారం: https://www.facebook.com/SaiRealAttitudeManagement
సాయి రామ్ భక్తి,జ్ఞాన సంబంధ వీడియోలు: https://www.youtube.com/user/sairealattitudemgt


ఈ జ్ఞాన యజ్ఞంలో ప్రతి ఒక్కరు పాల్గొని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని,మీరు సంతృప్తులైతే మరొక సాధకునికి, జిజ్ఞాసువులకు మార్గం చూపించగలరని ఆశిస్తున్నాము.

SaiRealAttitudeManagement(SAI RAM) - సాయి నిజ వ్యక్తిత్వ నిర్వహణ(సాయి రామ్)

* సర్వం శ్రీ సాయి నాథ పాద సమర్పణమస్తు *

మోహన్ పబ్లికేషన్స్ వారి వెబ్ సైట్:

http://www.mohanpublications.com/



అతి విశిష్టం ఈ దానం!

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.



రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, జవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

108 నామాల్లో
సంపూర్ణ రామాయణం



రచన

"ప్రవచన ప్రభాకర, ఉపన్యాసకేసరి, భాగవతరత్న"

బ్రహ్మశ్రీ **జి.వి.యస్.సుబ్రహ్మణ్యశర్మ,** ఎం.ఏ.,

ప్రచురణ :
శ్రీ శాంతి ఆశ్రమం - ది మిషన్ ఆఫ్ పీస్
శ్రీ శాంతి ఆశ్రమం (పోస్టు)
(వయా) శంఖవరం - 533 446
తూ।।గో।।జిల్లా, ఆంధ్రప్రదేశ్
ఫోన్ : 08868 - 244266

ఈ పుస్తకము శ్రీమతి సంకా విజయలక్ష్మి & మిత్రబృందం బెంగుళూరు వారి ఆర్థిక సాయంతో ముద్రింపబడినది. వారికి, వారి కుటుంబ సభ్యులందరికి శ్రీ సీతారామచంద్రుల అనుగ్రహము, శ్రీస్వామివారి ఆశీస్సులు సదా లభించుగాక !

ముద్రణ నిర్వాహణ :
మోహన్ పబ్లికేషన్స్
కోటగుమ్మం, రాజమండ్రి -1.
WWW.MOHANPUBLICATIONS.COM



నా జన్మదినము మీ జన్మదినము

మీ అందరకు 110వ జన్మదిన శుభాకాంక్షలు

లోకా స్సమస్తా స్సుఖినో భవంతు

- స్వామి ఓంకార్

తేదీ : 21-1-2004



రచయిత :
శ్రీ గోళ్ళమూడి వెంకట శ్రీహరి సుబ్రహ్మణ్యశర్మ
వైస్ ప్రిన్సిపాల్, రీడరు, సంస్కృత శాఖాధ్యక్షులు (రిటైర్డ్)
మిసెస్ ఏ.వి.యన్. కళాశాల, **విశాఖపట్నం.**

ముందుమాట

మన ఆర్ష సంస్కృతికి ఇతిహాస, పురాణాలే మూలాలు. కనుక వానిని నిత్యం స్మరించుకోవటం భారతీయులందరికి ఒక సంప్రదాయం అయిపోయింది. శ్రీమద్రామాయణం కేవలం కథమాత్రమేకాక, ఆధ్యాత్మిక సందేశాన్ని కూడా అంది స్తుంది. బ్రహ్మతత్త్వాన్ని అందజేయ టానికి "బ్రహ్మ" పదములోని పైఅక్షరాలను మాత్రమే స్వీకరిస్తూ "బహ" కథ ప్రవహిస్తూ ఉంటుంది. కొంచెం లోతుకుదిగి ఈ"బ్రహ్మ" పదంలోని క్రింది రెండక్షరాలు పరిశీలిస్తే అవి "రామ"బ్రహ్మతత్త్వాన్ని అంద జేస్తాయి. ఆ బ్రహ్మోపాసనమే మోక్షసాధన మార్గము. కనుక సాధకులం దరు సిద్ధిని పొందేటందుకును, జీవులందరు సుఖశాంతులను పొందేటందుకును శ్రీమద్రామాయణాన్ని విధిగా పారాయణం చేయాలి. ఈ పారాయణకు సమయము దొరకునా? అనికొందరు సందేహపడు తుంటారు. సమయాన్ని కల్పించుకోవలసినది మనమేకాని, వేరుగా సమయము ఎక్కడి నుండి ఊడిపడదు. అందువలననే మన పూర్వులు గృహముల యందలి నిత్యకృత్యములను యథావిధిగా చేసుకుంటూనే, ఆధ్యాత్మిక సాధనను కూడా విధినిర్వహణతోపాటే కొనసాగించే వారు. భగవద్గీతలో శ్రీకృష్ణుడు చేసిన ఉపదేశమే "మా మనుస్మర, యుధ్యచ" అనువాక్యమే వారికి మార్గదర్శకమైనది. అందువలననే మనపూర్వికులు ఇంటి పనులను చేసుకుంటూనే రామాయణ, భాగవతాది గ్రంథముల యందలి ముఖ్య ఘట్టాలను పాడుకొనేవారు. అలా పాడుకొనే గీతాలలో "నామ రామాయణం" ఒకటి. రామాయణ కథను రామనామాలతో జోడించి, తేలికగా తక్కువ సమయంలో పాడుకొనే అవకాశాన్ని కలిగి స్తుంది ఈ నామరామాయణం.

వాల్మీకి శ్రీమద్రామాయణాన్ని 24వేల శ్లోకాలలో రచించాడు, దానినిపూర్తిగా ప్రతిరోజు పారాయణం చేయటం ఎవరికీసాధ్యం కాదు.

పైగా శ్రీమద్రామాయణం పారాయణం చేయటానికి చాలా నియమా లున్నాయి. కనుకనే చాలమంది ఈ రామాయణ పారాయణం చేయటం మానుకున్నారు. అత్యధిక శాంతి సుఖాలను అవలీలగా అందించే ఈరామాయణ పారాయణాన్ని జనులందరికి అందుబాటు లోకి తేవాలని ఉదారులు, మహాత్ములు అయిన మన పెద్దలు ఈ రామాయాణాన్ని 108పాదములలోనికి సంక్షేపించి మన కందించారు. ఈనామరామాయణ పారాయణానికి అంతగా నియమనిష్ఠలు అవసర ములేదు. భక్తిఉంటేచాలు, ఆసక్తి ఉంటేచాలు, అవకాశాన్ని మనమే కల్పించుకొని ఎవ్వరైనా, ఎక్కడైనా, ఎప్పుడైనా, హాయిగా పారాయణం చేసుకోవచ్చు. ప్రతిపాదంలోను, శ్రీరాముని రూప,లీలా,గుణ, వైభవా దులను వివరించే శ్రీరాముని నామము ఉంటుంది కనుక, దీనికి నామ రామాయణం అనిపేరు పెట్టారు. ఇన్ని విషయాలను గమనించి, శ్రీశాంతి ఆశ్రమము భక్తులు తమ సత్సంగములో ప్రతి ఏకాదశినాడు విధిగా ఈ నామరామాయణంను పారాయణం చేయాలి అని ఒక నియమాన్ని పెట్టుకొని, చదువు తున్నారు. కేవలం పారాయణంచేసే కంటె, దాని అర్థంకూడ తెలిసికొని, చదువుతున్నారు. కేవలం పారాయ ణం చేసే కంటె దానిఅర్థం కూడ తెలిసికొని, పారాయణంచేస్తే ఫలితం ఇంకా ఎక్కువగా లభిస్తుందనే ఉద్దేశంతో ఈ నామ రామాయణానికి అర్థాన్ని వ్రాయుడని నన్ను కోరినారు. త్యాగరాజస్వామిపాడిన "తెలిసి రామచింతన చేయవే ఓమనసా" అన్న భావానికి అనుగుణముగా లఘువాక్యాలలో ఈనామాలకు అర్థాన్ని సమకూర్చాను. ప్రతి నామ మునకు అర్థాన్ని చెప్తూ రామాయ ణంలోని ఏ ఘట్టాన్ని సూచిస్తుందో కూడ, ఈ వ్యాఖ్యానములో వివరించాను. ఇందలి అంశములను తెలిసికొని, పారాయణంచేసి, అందరు తరింతురని ఆశించుచున్నాను.

–రచయిత

గ్రంథ ప్రత్యేకత

సాంప్రదాయికముగా చదువు ఈ స్తోత్రములో ఉన్న కొన్ని నామములను కథా సందర్భమునుబట్టి ఈ పుస్తక ములో కొన్ని మార్పులను చేసితిని. పాఠకులు గమనింప ప్రార్థన. అవి : 1. నావికధావిత మృదుపదరామ అనే15వ నామము బాలకాండలో ఉన్నది. కాని ఆ కథ బాలకాండలో కాక అయోధ్య కాండలో వచ్చును. కనుక ఆ నామమును అయోధ్యా కాండములోనికి 27వ నామముగా మార్చితిని. అందువలన 15 నుండి 27 వరకు గల నామముల సంఖ్య మారును. 2. ఈ నామరామాయణమునందలి నామము లన్నియు మూడేసి చతుర్మాత్రా గణములతోను చివరకు 'రామ' అను సంబోధనాత్మక పదముతోను కూర్పబడినది. కొన్నిచోట్ల నామములు తాళానుగుణముగా, లేక ఛందో భంగమును కలిగించినట్లనిపించును. అట్టి నామమును ఎట్లు దిద్దుకోవలెనో కుండలీ కరణములో చూపితిని. ఉదాహరణమునకు 59వ నామము "సీతావేదిత కాకావన (కాకప)" ఈ నామరామాయణ స్తోత్రమునందు బాల కాండలో 21 నామములు. అయోధ్యకాండలో 13 నామ ములు, అరణ్య కాండలో 14 నామములు, కిష్కింధా కాండలో 5 నామ ములు, సుందరకాండలో 8 నామములు,

యుద్ధకాండలో 25 నామములు, ఉత్తర కాండలో 22 నామములు ఉన్నవి మొత్తము మీద 108 నామములు ఉన్నవి. కావున అన్ని కాండలు అందరకు అవగాహన కాగలవని ఆశిస్తున్నాను. ఇంతేకాక మొదట పారాయణ దారుల సౌకర్యము కొరకు 108 నామాలు ప్రత్యేకముగా ముద్రించిన బాగుండునని తలచి వానిని ముద్రించు చున్నాను.

కావున పారాయణదారులు సులభముగా ముందు పారా యణ గావించి, విడిగా అర్థములు గ్రహించవచ్చు. లేదా పారాయణము – అర్థము ఒకేసారి పఠించునట్లు పుస్తక ప్రచురణ గావింపబడినది.

ఎల్లరకూ శ్రీ సీతారామచంద్రుల అనుగ్రహము లభించి సుఖశాంతులతో జీవన యాత్ర సాగింతురు గాకయని నా ప్రార్థన.

–రచయిత

శ్రీ నామ రామాయణము

బాలకాండము

1. శుద్ధబ్రహ్మపరాత్పర రామ!
2. కాలాత్మకపరమేశ్వర రామ!
3. శేషతల్పసుఖనిద్రిత రామ!
4. బ్రహ్మాద్యమరప్రార్థిత రామ!
5. చండకిరణకులమండన రామ!
6. శ్రీమద్దశరథనందన రామ!
7. కౌసల్యాసుఖవర్ధన రామ!
8. విశ్వామిత్రప్రియధన రామ!
9. ఘోరతటాకాఘాతక రామ !
10. మారీచాదినిపాతక రామ !
11. కౌశికమఖసంరక్షఖ రామ !
12. శ్రీమదహల్యోద్ధారక రామ !
13. గౌతమమునిసంపూజిత రామ !
14. సురమునివరగణసంస్తుత రామ !
15. మిథిలాపురజనమోహక రామ !
16. విదేహమానసరంజక రామ !
17. త్ర్యంబకకార్ముకభంజక రామ !
18. సీతార్పితవరమాలిక రామ !
19. కృతవైవాహికకౌతుక రామ !
20. భార్గవ దర్పవినాశక రామ !
21. శ్రీమదయోధ్యాపాలక రామ !

అయోధ్యా కాండము

22. అగణితగుణగణభూషిత రామ !
23. అవనీతనయాకామిత రామ !
24. రాకాచంద్రసమానన రామ !
25. పితృవాక్యాశ్రితకానన రామ !
26. పియగుహవినివేదితపద రామ !
27. నావికథావితమృదుపద రామ !
28. తత్క్షాళితనిజమృదుపద రామ !
29. భరద్వాజముఖానందక రామ !
30. చిత్రకూటాద్రినికేతన రామ !
31. దశరథసంతతచింతత రామ !
32. కైకేయీతనయార్థిత రామ !
33. విరచితనిజపితృకర్మక రామ !
34. భరతార్పిత నిజపాదుక రామ !

అరణ్య కాండము

35. దండకవనజనపావన రామ !
36. దుష్టవిరాధవినాశన రామ !
37. శరభంగసుతీక్ష్ణార్చిత రామ !
38. దుష్టవిరాధవినాశన రామ !

39. గృధ్రాధిపసంసేవిత రామ !
40. పంచవటీతటసుస్థిత రామ !
41. శూర్పణఖార్తివిధాయక రామ !
42. ఖరదూషణముఖసూదక రామ !
43. సీతాప్రియహరిణానుగ రామ !
44. మారీచార్తికృదాశుగ రామ !
45. వినష్టసీతాన్వేషక రామ !
46. గృధ్రాధిపగతిదాయక రామ !
47. శబరీదత్తఫలాశన రామ !
48. కబంధబాహుచ్ఛేదన రామ !

కిష్కింధా కాండము

49. హనుమత్సేవితనిజపద రామ !
50. నతసుగ్రీవాభీష్టద రామ !
51. గర్వితవాలిసంహారక రామ !
52. వానరదూతప్రేషక రామ !
53. హితకరలక్ష్మణసంయుత రామ !

సుందరకాండము

54. కపివరసంతతసంస్మృత రామ !
55. తద్గతివిఘ్నధ్వంసక రామ !

56. సీతాప్రాణాధారక రామ !
57. దుష్టదశాననదూషిత రామ !
58. శిష్టహనూమద్భూషిత రామ !
59. సీతావేదితకాకావన (కాకప)రామ !
60. కృతచూడామణిదర్శన రామ !
61. కపివరవచనాశ్వాసిత రామ !

యుద్ధ కాండము

62. రావణనిధన ప్రస్థిత రామ !
63. వానరసైన్యసమావృత రామ !
64. శోషితసరిదీశార్థిత రామ !
65. విభీషణాభయదాయక రామ !
66. పర్వతసేతునిబంధక రామ !
67. కుంభకర్ణశిరశ్ఛేదక రామ !
68. రాక్షససంఘవిమర్దక రామ !
69. అహిమహిరావణచారణ రామ !
70. సంహృతదశముఖరావణ రామ !
71. విధిభవముఖసురసంస్తుత రామ !
72. ఖస్థితదశరథవీక్షిత రామ !
73. సీతాదర్శనమోదిత రామ !
74. అభిషిక్తవిభీషణనత రామ !

75. పుష్పకయానారోహణ రామ !
76. భరద్వాజాభినిషేవణ రామ !
77. భరతప్రాణప్రియకర రామ !
78. సాకేతపురీభూషణ రామ !
79. సకలస్వీయసమానత రామ !
80. రత్నలసత్పీఠస్థిత రామ !
81. పట్టాభిషేకాలంకృత రామ !
82. పార్థివకులసమ్మానిత రామ !
83. విభీషణార్పితరంగక రామ !
84. కీశకులానుగ్రహకర రామ !
85. సకలజీవసంరక్షక రామ !
86. సమస్త లోకాధారక రామ !

ఉత్తర కాండము

87. ఆగతమునిగణసంస్తుత రామ !
88. విశ్రుతదశకంఠోద్భవ రామ !
89. సీతాలింగననిర్వృత రామ!
90. నీతిసురక్షితజనపద రామ !
91. విపినత్యాజితజనకజ రామ !
92. కారితలవణాసురవధ రామ !

93. స్వర్గతశంబుక సంస్తుత రామ !
94. స్వతనయకుశలవవందిత రామ !
95. అశ్వమేధక్రతుదీక్షిత రామ !
96. కాలావేదితసురపద రామ !
97. ఆయోధ్యకజనముక్తిద రామ !
98. విధిముఖవిబుధానందక రామ !
99. తేజోమయనిజరూపక రామ !
100. సంసృతిబంధవిమోచక రామ !
101. ధర్మస్థాపనతత్పర రామ !
102. భక్తిపరాయణముక్తిద రామ !
103. సర్వచరాచరపాలక రామ !
104. సర్వభవామయవారక రామ !
105. వైకుంఠాలయసంస్థిత రామ !
106. నిత్యానందపదస్థిత రామ !
107. రామ రామ జయ రాజారామ !
108. రామ రామ జయ సీతారామ !

-000-

ప్రార్థన

భయహర మంగళ దశరథరామ !
జయ జయ మంగళ సీతారామ !
మంగళకర జయ మంగళరామ !
సంగతశుభవిభవో దయ రామ !
ఆనందామృతవర్షక రామ !
ఆశ్రితవత్సల జయ జయ రామ !
రఘుపతి రాఘవ రాజారామ !
పతితపావన సీతారామ !

రామ ! రామ ! జయ రాజా రామ !
రామ ! రామ ! జయ సీతారామ !
హరిః ఓం తత్సత్ !



108 నామాల్లో సంపూర్ణరామాయణము

1. శుద్ధబ్రహ్మపరాత్పర రామ !

అర్థము : ఓశుద్ధబ్రహ్మమా! పరాత్పరుడా! రామా! నిన్ను స్తుతించుచున్నాను. కనుక నన్ను కరుణింపుము.

వ్యాఖ్య : పైకి ఇందులో ఉన్నది రామకథయే. అయినను ఆ రాముడు సామాన్యవ్యక్తి, సాధారణవ్యక్తి కాదు. మరి ఎవరు? అని అలోచిస్తే అతడు శుద్ధబ్రహ్మ స్వరూపుడు, గుణసంగము, మాయాసంగము కలిగిఉన్న ఆత్మ, పురుషుడు అగును. సామాన్య వ్యక్తి అగును. కాని రాముడు ఆ త్రిగుణసంగము, మాయా సంగము లేని గుణాతీతుడు, మాయాతీతుడు అయినవాడు. పైగా అన్నిటికంటె, అందరి కంటె పెద్దవాడు. అందువలన శ్రీరాముడు శుద్ధబ్రహ్మ అయినాడు. మనకంటె ఉన్నత స్థితియందున్నవారు (పరులు) దేవతలు. శ్రీరాముడు ఆ పరులైన దేవతలకంటె పరుడు=ఉత్తముడైనవాడు.కనుక శ్రీరాముడు పరాత్పరుడైనాడు.

2. కాలాత్మక పరమేశ్వర రామ !

అర్థము : ఓ కాలస్వరూపుడా ! పరమేశ్వరుడా ! ఓ శ్రీరామా ! నిన్ను స్తుతించు చున్నాను. కనుక నన్ను కరుణింపుము.

వ్యాఖ్య : శ్రీరాముడు కాలస్వరూపుడు, కాలా తీతుడు, కనుక కాలాధీనులమైన మనకంటె గొప్ప వాడు. ఈశ్వరు డనగా నియమించు శక్తికలవాడు. జీవులకు ఈశ్వరత్వము పరిమితము. అంటే దేవతల ఈశ్వరత్వము కూడా మన కంటె గొప్ప దైనను పరిమిత మైనదే. కాని శ్రీరాముని ఈశ్వరత్వము అపరిమితము, అనంతము, పరమము. అందువలన శ్రీరాముడు పరమేశ్వరుడు అయినాడు.

3. శేషతల్ప సుఖనిద్రిత రామ !

అర్థము : ఆదిశేషుని పక్కవై సుఖముగా నిద్రిం చిన ఓ శ్రీరామా! నిన్ను స్తుతించుచున్నాను. కనుక నన్ను కరుణింపుము.

వ్యాఖ్య : ఎవరికైనను నిద్రసుఖము నిచ్చును. ఆ నిద్రా సుఖము పడుకొని ఉన్న పక్కమీద ఆధారపడి ఉండును. శ్రీరాముడు అవతరింపకముందు శ్రీమహా విష్ణువుగా ఉండి, ఆదిశేషుని పడకగాచేసికొని, సుఖ ముగా నిద్రించుచుండును. ఆదిశేషుని శరీరము మెత్తగా ఉం డును. చల్లగా ఉండును. తన శరీరమును చుట్టలు చుట్టి, శ్రీమహావిష్ణువు పరుండుటకై విశాలమైన పడకగా తయారు చేయును. శేషుని రంగుతెలుపు కనుక అది తెల్లని పక్క. సుఖనిద్రకు ఉపకరించుటకు పడకకు కావలసిన 1.

మెత్తదనము 2. చల్లదనము 3. తెల్లదనము 4. వైశా ల్యము 5. ఎత్తుదనము అను ఐదు గుణములు శేషశయన మునకు ఉన్నవి. ఈ పద కనే సంప్రదాయజ్ఞులు పంచ శయనము అందురు. పంచశయ నము మీద పరుండి ఉన్న రాముడు సుఖనిద్రను పొందు ననుటలో ఎట్టి సందేహము లేదు.

ఈ నామమునందు శ్రీమహావిష్ణువు శ్రీరాము డుగా అవతరించుటకు దారితీసిన పరిస్థితి సూచింప బడినది. రావణుని దురాగతములను భరింపలేని దేవతలు, ఋషులు, శేషశయనముమీద సుఖనిద్ర నొందుచున్న శ్రీ మహావిష్ణువును సమీపించి, భూలోకమునందు అవత రింపుమని ప్రార్థించిన నామము ఇది. ఈ నామము నుండి రామాయణకథ ఆరంభమైనది. 1,2 నామములు శ్రీరాముని ప్రార్థించుటకై వ్రాయబడినవి.

4. బ్రహ్మాద్యమరప్రార్థిత రామ !

అర్థము : బ్రహ్మామొదలగు దేవతలచేత రావ ణుని వధించుటకై భూలోకమునందు అవతరింప వయ్యా అని ప్రార్థింపబడిన ఓ శ్రీరామా ! నిన్ను స్తుతించుచున్నాను. కనుక నన్ను కరుణింపుము.

5. చండకిరణకులమండన రామ !

అర్థము : సూర్యవంశమునకు అలంకారముగా శ్రీరాముడుగా అవతరించిన ఓస్వామీ! నిన్ను స్తుతించు చున్నాను. కనుక నన్ను కరుణింపుము.

వ్యాఖ్య : దేవలోకమున పుట్టుకయే ఉండదు. కనుక వారిలో కులముల ప్రసక్తియే యుండదు.కాని పుట్టుకయే లేని విష్ణువు భూలోకమునందు అవతరింప వలసినచో ఈ లోకపు నియమములనుబట్టి ఒక కులము వంశము కావలసివచ్చినది. దేవతల ప్రార్థన లచే అవతరింపదలచిన శ్రీమహావిష్ణువు శ్రీరామావ తారములో చండకిరణకుల మున (సూర్యవంశమున) అవతరించినాడు. ఆ వంశపు కీర్తి ప్రతిష్ఠలను పెంచినాడని భావము.

6. శ్రీమద్దశరథనందన రామ !

అర్థము : శ్రీమంతుడైన దశరథ మహారాజు యొక్క కుమారుడైన ఓ శ్రీరామా ! నిన్ను స్తుతించు చున్నాను. కనుక నన్ను కరుణింపుము.

వ్యాఖ్య : భూలోకమునందు అవతరింపదలచిన పర మాత్మునకు వంశముతో పనిపడినట్లే తల్లితండ్రులు కూడ కావలసివచ్చిరి. అందువలన ఈ నామమునందు దశ రథుడు అనగా ధనముగల దశరథుడు అని అర్థముకాదు.

శ్రీ అనగా భగవత్ సంబంధము, భగవదనుగ్రహము అని అర్థము. భగవదనుగ్రహముచే శ్రీమహావిష్ణువు దశరథునకు కుమారుడుగా అవతరించినాడు. ఈ అనుగ్రహమే దశరథుని శ్రీరామునకు తండ్రిగా చేసినది. అందువలన దశరథుడు శ్రీమంతు డైనాడు.

7. కౌసల్యా సుఖవర్ధన రామ !

అర్థము : తల్లియగు కౌసల్యకు కుమారుడవై, ఆమెకు ఆనందమును పెంపొందింపజేసిన ఓశ్రీరామా! నిన్ను స్తుతించుచున్నాను. కనుక నన్ను కరుణింపుము.

వ్యాఖ్య : వాస్తవమునకు లేని పితృసంబంధమును 7వనామము శ్రీరామునకు కల్పించిచెప్పినట్లే, ఈ నామము మాతృసంబంధమును సూచించును. ఈవిష యముచే వాల్మీకి కౌసల్యానందవర్ధనః అనిపేర్కొని నాడు.

8. విశ్వామిత్రప్రియధన రామ!

అర్థము : శిష్యరూపమున, సాధనరూపమున విశ్వా మిత్రునకు ఇష్టమైన ధనమైనవాడా ! శ్రీరామా! నిన్ను స్తుతించుచున్నాను కనుక నన్ను కరుణింపుము.

వ్యాఖ్య: శ్రీరామునికి బాల్యావస్థ గడిచినది. వసి ష్ఠునియొద్ద విద్యాభ్యాసము ముగిసినది. ఇక,అవతార కార్యక్రమమును ప్రారంభింపదలచినాడు. శ్రీరాముడు

సీతాపహరణము ద్వారా రావణ సంహారముచేసి, శ్రీరామావతార కార్యక్రమమును నిర్వహించినాడు. రావణుడు సీతను అపహరింపవలెనన్నచో శ్రీరాముడు సీతను చేపట్టవలెను. దానికి నాంది పలికినాడు విశ్వా మిత్రుడు. విశ్వామిత్రునకు సర్వార్థసాధకమైన, ప్రియమైన ధనము శ్రీరాముడేనట. విశ్వామిత్రుని యజ్ఞ రక్షణమునకును అతని నుండి బలాతి బలలు అను విద్యలను స్వీకరించుటకును సాధనమైనవాడు శ్రీరాముడు.

9. ఘోరతాటకాఘాతక రామా !

అర్థము : క్రూరురాలైన తాటక అను రాక్షసిని సంహరించిన వాడా ? శ్రీరామా! నిన్ను స్తుతించుచున్నాను కనుక నన్ను కరుణింపుము.

వ్యాఖ్య: ధర్మస్థాపనమునకును, సత్కర్మాచరణమునకును శ్రేయాంసి బహు విఘ్నాని అన్నట్లు ఎన్నో అడ్డంకులు ఏర్పడుచుండును. శ్రీరాముని ధర్మస్థాపన కార్యక్రమమునకు మొట్టమొదటగ తగిలిన అడ్డును, ఘోరమైన తాటక అనురాక్షసి కలిగించినది. దుష్టులను సంహరించుటయు, ఎంతటి పెద్ద ఆపదనైనను నశింప జేసి, సుఖశాంతులను నెలకొల్పుటయును భగవంతుని లక్ష్యము.

10. మారీచాదినిపాతక రామా !

అర్థము : మారీచుని అవలీలగా దూరముగా విసిరివేసిన ఓ శ్రీరామా ! నిన్ను స్తుతించుచున్నాను. కనుక నన్ను కరుణింపుము.

వ్యాఖ్య : విఘ్నములను నశింపచేయుటయే భగవంతుని కర్తవ్యము అని తెలిసికొంటిమి కదా. శ్రీరాముని ధర్మస్థాపనమార్గములో అడ్డుతగిలిన రెండవ విఘ్నము తాటక కుమారుడైన మారీచుడు అను రాక్షసుడు. అతనిని పారద్రోలిన వృత్తాంతము నీ నామము సూచించుచున్నది.

11. కౌశికమఖసంరక్షక రామా !

అర్థము : ధర్మాత్ముడైన తపశ్శాలియైన, విశ్వా మిత్రుని యజ్ఞమును రాక్షసుల బారినుండి రక్షించినవాడా! శ్రీరాముడా ! నిన్ను స్తుతించుచున్నాను. కనుక నన్ను కరుణింపుము.

వ్యాఖ్య : దుష్టశిక్షణము, శిష్టరక్షణము, ధర్మ స్థాపనము భగవదవతారమునకు ముఖ్యప్రయోజన ములు. పై 9,10 నామములలో దుష్టశిక్షణము వివరింపబడినది. ఈ నామమునందు శిష్టరక్షణము సూచింపబడినది.

12. శ్రీమదహల్యోద్ధారక రామా !

అర్థము : శ్రీమత్=భగవద్భక్తిగల, భగవత్‌దాసి యైన, అహల్య అను గౌతముని భార్యను శిలారూపశాపము నుండి ఉద్ధరించిన ఓరామా! నిన్ను స్తుతించుచున్నాను. నన్ను కరుణింపుము.

వ్యాఖ్య : విశ్వామిత్రుని యజ్ఞమును రక్షించిన తర్వాత రామలక్ష్మణులు జనకమహారాజు యొక్క నగర మైన మిథిలకు బయలుదేరిరి. దారిలో గౌతమాశ్రమ మునకు చేరి, అచ్చట భర్తయొక్క శాపముచే శిలగామారి యున్న అహల్యను శాపమునుండి ఉద్ధరించిన కథ ఈ నామము నందు ప్రతిపాదింపబడినది. ఈ నామము నందు భగవంతుని అఘటన ఘటనా చాతుర్యము వివరింపబడినది.

13. గౌతమమునిసంపూజిత రామా !

అర్థము : గౌతమ మహర్షిచే బాగుగాసేవింప బడిన ఓ రామా ! నిన్ను స్తుతించుచున్నాను. కనుక నన్ను కరుణింపుము.

వ్యాఖ్య : అహల్యను శాపమునుండి ఉద్ధరించి ఆమె భర్త వద్దకుచేర్చగా, ఆమె భర్తయగు మహర్షి గౌతముడు శ్రీరాముని సేవించి, స్తుతించిన వృత్తాంతము ఇందు చెప్పబడినది. ఋషీశ్వరులే సేవింపదగినవారు. అట్టి ఋషిచే

శ్రీరాముడు సేవింపబడినాడన్నచో శ్రీరాముని మాహాత్మ్యము ఎట్టిదో మనము ఊహించు కొనవలెను.

14. సురమునివరగణ, సంస్తుత రామా !

అర్థము : గౌతముడు ఒక్కడేకాదు, సురులు= దేవతలు, మునివర=మునిశ్రేష్ఠులయొక్క, గణ=దండ కారణ్యమునందున్న ఋషీశ్వర బృందముచే ప్రస్తుతింప బడిన ఓ శ్రీరామా ! నిన్ను స్తుతించుచున్నాను. కనుక నన్ను కరుణింపుము.

వ్యాఖ్య : శ్రీరాముని మహత్త్వమును గుర్తించి సేవించినవారిగురించి ఈనామమునందు చెప్పబడినది.

15. మిథిలాపురజనమోహన రామా !

అర్థము : మిథిలాపురములోని జనులందరిని నీ సౌందర్యముతో మోహపరచిన ఓ రామా! నిన్ను స్తుతించుచున్నాను. కనుక నన్ను కరుణింపుము.

వ్యాఖ్య : పెండ్లికొడుకునకు ఉండవలసిన రూపసౌందర్యము ఇందు వివరింపబడినది. అహల్యను శాపమునుండి ఉద్ధరించి, జనకుని రాజధానియగు మిథిలాపురమును రామలక్ష్మణులు ప్రవేశించెను. అందలి పురజనులందరు వారిని చూచిరి. శ్రీరాముడు తన దివ్యసౌందర్యముతో ఆ పురప్రజలందరిని మోహపరచి, ఆకర్షించిన వృత్తాంతము ఇందు ఉన్నది.

16. విదేహమానసరంజన రామ !

అర్థము : పెండ్లికుమారుడు శ్రీరాముడుగా, నీకు కాబోవు మామగారుఅగు విదేహ మహారాజుయొక్క (1.విదేహపట్టణమునకు రాజైన, 2. శరీరభావనయే లేని మహాజ్ఞానియైన) మనస్సును రంజింపజేసిన లోకోత్తర సుందరుడా శ్రీరామా! నిన్నుస్తుతించుచున్నాను. కనుక నన్ను కరుణింపుము.

వ్యాఖ్య : దేహభావనలేని ఐహికవిముక్తుడైన జన కుని మనస్సుచే రంజింపజేసిన శ్రీరాముని సౌంద ర్యము అప్రమేయమైనదని ఇందలి భావము.

17. త్ర్యంబకకార్ముకభంజన రామ !

అర్థము : త్ర్యంబక=మూడుకన్నులుకల శివుని యొక్క, కార్ముక=వింటిని, భంజన=విరుగగొట్టిన ఓ రామా! నిన్ను స్తుతించుచున్నాను. కనుక నన్ను కరుణిం పుము.

వ్యాఖ్య : సీతాకళ్యాణమునకై రాముడు చేసిన శివ ధనుర్భంగ వృత్తాంతము ఇందు సూచింపబడినది.

18. సీతార్పితవరమాలిక రామ !

అర్థము : శివధనుర్భంగమును చేయగానేజనకుని అజ్ఞమేరకు సీత, స్వయంవరమాలికనుతెచ్చి శ్రీరాముని

మెడలోవేయగా, దానితో వెలుగొందు ఓ రామా!నిన్ను స్తుతించుచున్నాను. కనుక నన్ను కరుణింపుము.

వ్యాఖ్య : సీతాస్వయంవరోత్సవము ఈ నామము నందు సూచింపబడినది. ఈ నామమునందు "సీత అర్పిం చిన మాలను స్వీకరించినవాడా"అనుటచే సీతవలె జీవులు ఆత్మసమర్పణముచేసినచో భగవంతుడు దానిని స్వీకరించు నను సూచన ఉన్నది.

19. కృతవైవాహికకౌతుక రామ !

అర్థము : స్వయంవరము అయిన తరువాత, కళ్యాణ ముహూర్తము సమీపింపగా, పెళ్ళికై (కౌతుక) ఉత్సాహ మును కలిగించు పెళ్ళివేషమును ధరించిన ఓరామా! నిన్ను స్తుతించుచున్నాను. కనుక నన్ను కరుణింపుము.

20. భార్గవదర్పవినాశక రామ !

అర్థము : "నాగవల్లి నిష్ఠూరము" అనుమాట ప్రకా రము పెళ్లి అయిన తరువాత ఒక పోట్లాట రావలెనట ! అందువలననే శ్రీరామ కళ్యాణానంతరము రామునితో పోరాడుటకు వచ్చిన భార్గవ=పరశురాముని యొక్క, దర్ప= గర్వమును, వినాశక=నశింపజేసిన, ఓ శ్రీరామా! నిన్ను స్తుతించు చున్నాను. కనుక నన్ను కరుణింపుము.

21. శ్రీమదయోధ్యాపాలక రామ !

అర్థము : శ్రీమదయోధ్యా=భగవత్ సంబంధము కల అయోధ్యానగరమును పరిపాలించిన ఓరామా ! నిన్ను స్తుతించుచున్నాను. కనుక నన్ను కరుణింపుము.

వ్యాఖ్య : మిథిలానగరములో సీతను పెండ్లి చేసికొని గృహప్రవేశమునకై తన దేశమునకు వచ్చి అయోధ్యకు రాజైన వానిని తలచినాడు.

ఈ 21 నామములలో బాలకాండ యొక్క సారాం శము అందింపబడినది. ఇక అయోధ్యా కాండము లోనికి ప్రవేశింతము.

అయోధ్యాకాండము

22. అగణితగుణగణభూషిత రామ !

అర్థము : అగణిత = లెక్కించుటకు వీలుకానన్ని ఎక్కువ, గుణగణ = మంచిగుణములతో, భూషిత = అలంకరింపబడిన ఓ రామా ! నిన్ను స్తుతించుచు న్నాను. కనుక నన్ను కరుణింపుము.

వ్యాఖ్య : సీతారాముల వైవాహిక జీవితము హాయిగా సాగుచుండగా అయోధ్యపుర ప్రజలందరు శ్రీరాముని అనంత గుణములను ప్రశంసించిరి.

23. అవనీతనయాకామిత రామ !

అర్థము : అవనీతనయా=భూపుత్రియైన సీత చేత, కామిత = ప్రేమింపబడిన లేక కోరబడిన ఓ రామా! నేను నిన్ను స్తుతించుచున్నాను. కనుక నన్ను కరుణిం పుము.

వ్యాఖ్య : సీతారాముల అన్యోన్య దాంపత్యము ఈ నామమునందు సూచింపబడినది.

24. రాకాచంద్రసమానన రామ !

అర్థము : రాకా=పూర్ణిమనాటి, చంద్రసమ = చంద్రునివంటి, ఆనన=ముఖముతో, ఆనందింపజేయు ఓరామా! నేను నిన్ను, స్తుతించుచున్నాను. కనుక నన్ను కరుణింపుము.

వ్యాఖ్య : రాముడు అనగా రంజింపజేయువాడు, ఆనందింపజేయువాడు అని అర్థము. 22వనామములో గుణములచేతను, 23వనామములో రూపసౌందర్యము చేతను, ప్రజలను, భార్యయైన సీతను ఆకర్షించినట్టే లోకములందలి సర్వజనులను, తన ముఖ చంద్రునితో ఆనందింప జేయువాడితడే. అని భావము.

25. పితృవాక్యాశ్రితకానన రామ !

అర్థము : పితృవాక్య=తండ్రిమాటవలన ఆశ్రిత= ఆశ్రయింపబడిన, కానన=అడవికల (దండకారణ్యము నకుచేరిన) ఓరామా! నేను నిన్ను స్తుతించుచున్నాను. కనుక నన్ను కరుణింపుము.

వ్యాఖ్య : "రామఃసత్యపరాక్రమ" అని వాల్మీకి ఎప్పుడు శ్రీరాముని ప్రశంసించు చుండును. అట్టి రాముని సత్య దీక్షకు ఉదాహరణము ఈ నామము.

26. ప్రియగుహవినివేదితపద రామ !

అర్థము : ప్రియగుహ = తన ప్రియమిత్రుడైన గుహుని, వినివేదితపద=పదములను సేవించిన వానినిగా చేసిన ఓ రామా ! నిన్ను నేను స్తుతించు చున్నాను. కనుక నన్ను కరుణింపుము.

వ్యాఖ్య : అరణ్యవాసము ప్రారంభించినశ్రీరాముని మొట్టమొదటగా కలిసినవాడు, అతని ప్రియమిత్రుడైన గుహుడు.

27. నావికధావితమృదుపద రామ !

అర్థము : నావిక=పడవలను నడుపు గుహుని చేత, ధావిత=కడుగబడిన, మృదుపద = మెత్తని పాదములుకల,

ఓరామా ! నిన్ను నేను స్తుతించు చున్నాను. కనుక నన్ను కరుణింపుము.

వ్యాఖ్య : గుహుడుచేసిన శ్రీరామ పాదసేవ ఇందు వర్ణింపబడినది.

28. తత్‌క్షాళితనిజమృదుపద రామ !

అర్థము : తత్=ఆ గుహునిచేత, క్షాళిత = కడుగ బడిన, నిజ=తనయొక్క, మృదుపద = మృదువైన పద ములు కల, శ్రీరామా! నేను నిన్ను స్తుతించు చున్నాను, కనుక నన్ను కరుణింపుము.

వ్యాఖ్య : 27వ నామమే మరల 28వ నామముగా పదముల మార్పుతో కూర్చబడినది.

29. భరద్వాజముఖానందక రామ !

అర్థము : భరద్వాజముఖ = భరద్వాజ మహర్షి యొక్క ముఖమునకు (తనరాకచే) ఆనందక=సంతో షము కలిగించిన ఓరామా! నేను నిన్ను స్తుతించు చున్నాను. కనుక నన్ను కరుణింపుము.

30. చిత్రకూటాద్రినికేతన రామ !

అర్థము : చిత్రకూటాద్రి = చిత్రకూట పర్వత ప్రాంతమునందు, నికేతన = పర్ణశాలను నిర్మించుకొని

నివశించిన ఓ రామా ! నేను నిన్ను స్తుతించుచున్నాను. కనుక నన్ను కరుణింపుము.

వ్యాఖ్య : "14సంవత్సరముల కాలము అరణ్య ములో సుఖముగా నివశించుటకు తగిన ప్రదేశము చిత్రకూటము" అని భరద్వాజ మహర్షిచెప్పగా శ్రీరాముడచ్చుట పర్ణశాలను నిర్మించుకొని నివసించెను.

31. దశరథసంతత చింతిత రామ !

అర్థము : దశరథ=దశరథ మహారాజుచేత, సంతత= నిరంతరము,చింతిత=దుఃఖముతోచింతించిన తండ్రికల ఓరామా! నేను నిన్ను స్తుతించుచున్నాను. నన్ను కరుణిం పుము.

వ్యాఖ్య : ఈ నామమునందు దశరథుని మరణ వార్త సూచింపబడినది. వనవాసమునకు బయలుదేరిన కుమా రుని తలచుకొని, దశరథుడు పరితపించెను.

32. కైకేయీ తనయార్థిత రామ !

అర్థము: కైకేయీ తనయ=కైక కొడుకైనభరతునిచేత, ఆర్థిత=1.రాజ్యమును స్వీకరింపుమని 2.లేనిచో ప్రతి నిధిగా పరిపాలించుటకు పాదుకలైనను ఇమ్మని కోరబడిన ఓరామా! నేను నిన్ను స్తుతించుచున్నాను. కనుక నన్ను కరుణింపుము.

వ్యాఖ్య : దశరథ మరణానంతరము రాజ్యపాలనము సమ్మతింపని, రాముని సత్యదీక్షయును, భరతుని ధర్మదీక్ష యును ఇందు వివరింపబడనవి.

33. విరచితనిజపితృకర్మక రామ !

అర్థము : పితృకర్మక=తండ్రికిచేయవలసిన పిండ ప్రదానాది పితృకర్మలను,విరచిత=నెరవేర్చిన ఓరామా! నేను నిన్ను స్తుతించు చున్నాను. కనుక నన్ను కరుణింపుము.

వ్యాఖ్య : శ్రీరాముని ధర్మమును పాటించుగుణము ఇందు పేర్కొనబడినది. భరతుని ద్వారా తండ్రియొక్క మరణవార్తను వినిన తరువాత, ఆతనికి పితృకార్య మును నిర్వర్తించి రాముడు తన ధర్మదీక్షను ప్రకటించి నాడు.

34. భరతార్పితనిజపాదుక రామ !

అర్థము: భరత=భరతునికై అతని కోరికమేరకు, నిజ పాదుక=తనపాదుకలను, అర్పిత=అర్పించిన,ఓరామా! నేను నిన్నుస్తుతించుచున్నాను. కనుక నన్ను కరుణింపుము.

ఈ నామముతో అయోధ్య కాండము పూర్తి అయినది.

అరణ్య కాండము

35. దండకవనజనపావన రామ !

అర్థము : పితృవాక్య పరిపాలన దీక్షతో సీతా లక్ష్మణ సమేతుడై దండకారణ్యములోనికి ప్రవేశించి అచ్చట ముని

జనులను నీదర్శన, స్పర్శన, సంభాషణములతో పవిత్రులను చేసిన ఓరామా! నేను నిన్ను స్తుతించుచున్నాను. కనుక నన్ను కరుణింపుము.

36. దుష్టవిరాధవిఖండన రామ !

అర్థము : దండకారణ్యమునందు విహరించుచు విరాధుడు అను రాక్షసుని ఖండించిన ఓరామా!నిన్ను నేను స్తుతించుచున్నాను. కనుక నన్ను కరుణింపుము.

వ్యాఖ్య : విరాధుడు 'జయుడు' అను ఒక గంధర్వుని కుమారుడు, శస్త్రాస్త్రములతో మరణము లేకుండ బ్రహ్మ నుండి వరమును పొందెను. అరణ్య మధ్యమున నడుచు చున్న రామలక్ష్మణులనుండి సీతను ఎత్తుకుపోవు చుండగా రామలక్ష్మణు లాతనిని భూమిలో పాతిపెట్టి ముందుకు సాగిరి.

37. శరభంగ, సుతీక్ష్ణార్ధిత రామ !

అర్థము : ఋషీశ్వరుల కోర్కెను తీర్చిన ఓరామా! నిన్ను నేను స్తుతించుచున్నాను. కనుక నన్ను కరుణింపుము.

వ్యాఖ్య : శరభంగుడు, సుతీక్ష్ణుడు అను ఇద్దరు ఋషీశ్వరులు ముందుగా శ్రీరాముని దర్శనమును, ఆ తరువాతమోక్షమును కోరినారు.

33

38. అగస్త్యానుగ్రహవర్ధిత రామ !

అర్థము : దండకారణ్యమునందు నివసించుచున్న అగస్త్య మహర్షియొక్క అనుగ్రహముచే వర్ధిల్లిన ఓ శ్రీరామా! నేను నిన్ను స్తుతించుచున్నాను. కనుక నన్ను కరుణింపుము.

39. గృధ్రాధిపసంసేవిత రామ !

అర్థము : గ్రద్దల రాజైన జటాయువుచేత దశరథ కుమారులుగా సేవింపబడిన రామా ! నిన్ను నేను స్తుతించు చున్నాను. కనుక నన్ను కరుణింపుము.

40. పంచవటీతటసంస్థిత రామ !

అర్థము : పంచవటి ప్రాంతమునందు పర్ణశాలను నిర్మించుకొని, దండకారణ్యమునందు నివసించిన ఓ రామా! నిన్ను నేను స్తుతించుచున్నాను. కనుక నన్ను కరుణింపుము.

41. శూర్పణఖార్తివిధాయక రామ !

అర్థము : శూర్పణఖ ముక్కు చెవులను లక్ష్మణుని ద్వారా కోయించి, దానికి దుఃఖమును కలిగించిన ఓ శ్రీరామా! నిన్ను నేను స్తుతించుచున్నాను. కనుక నన్ను కరుణింపుము.

34

వ్యాఖ్య : రావణుని సోదరియగు శూర్పణఖ శ్రీరాముని దివ్యసౌందర్యమును చూచి మోహించి, అతనిని వివాహమాడి ఆనందింప దలచినది "తానొ కటి తలచిన దైవ మొకటి తలచునను న్యాయము ప్రకారము ఆమె కోర్కె విఫలమగుటయేకాక విరూపమును కూడ పొందినది.

42. ఖరదూషణముఖమారక రామ !

అర్థము : ఖరుడు, దూషణుడు, త్రిశిరుడు అను రాక్షస సేనానాయకులను ససైన్యముగా అవలీలగా మట్టుపెట్టిన ఓరామా! నిన్ను నేను స్తుతించుచున్నాను. కనుక నన్ను కరుణింపుము.

వ్యాఖ్య : తన ముక్కు చెవులను కోసిన వారిపై ప్రతీకారము తీర్చుకొనుటకై శూర్పణఖ ప్రేరేపింపగా, తనపైకి ఒక్కుమ్మడిగా వచ్చిన ఖరదూషణాది 14 వేల మంది రాక్షసుల నొక్క వేటుతో సంహరించిన శ్రీరాముని పరాక్రమీ నామమునందున్నది.

43. సీతాప్రియహరిణానుగ రామ !

అర్థము : సీత కిష్టమైన ఆ మాయలేడిని తెచ్చి యిచ్చుటక దాని వెంటపడి పరుగెత్తిన ఓ శ్రీరామా! నిన్ను నేను స్తుతించుచున్నాను. కనుక నన్ను కరుణింపుము.

35

వ్యాఖ్య : సీతాహరణ ఘట్టమునకు నాంది పలుకు నది ఈ నామము. మాయలేడి ఇటునటు వనము నందు తిరుగాడుచుండగా సీతకు దానిపై మోజు కలిగినది. దానిని తెచ్చుటకై బయలుదేరిన రామునకు భార్యపైగల ప్రేమ ఇచ్చట వివరింపబడి నది.

44. మారీచార్తికృదాగ్రహరామ !

అర్థము : మారీచునకు ప్రాణార్తిని కలిగించు కోపము గల, ఓరామా! నిన్ను నేను స్తుతించుచున్నాను. కనుక నన్ను కరుణింపుము.

వ్యాఖ్య: 43వనామములో పేర్కొనబడినమాయలేడిగా వచ్చినదితాటక. కుమారులలో ఒకడైన మారీచుడు. వానిని సంహరించుటలో శ్రీరాముని కోప ప్రభావమిందున్నది.

45. వినష్టసీతాన్వేషక రామ !

అర్థము : అపహరింపబడిన సీతను వెదికిన ఓ రామా ! నిన్ను నేను స్తుతించుచున్నాను. కనుక నన్ను కరుణింపుము.

వ్యాఖ్య : (మారీచుని) బంగారులేడిని తెచ్చుటకై రాముడు సీతనుండి దూరముకాగానే రావణుడు కపట సన్యాసివేషమునవచ్చి సీతను అపహరించినాడు. ఆ సీతకై

36

వెదకుచు రాముడు తన భార్యా ప్రేమను, మానవత్వమును ప్రకటించినాడు.

46. గృధ్రాధిపగతిదాయక రామ !

అర్థము : జటాయువునకు సద్గతిని ప్రసాదించిన ఓరామా ! నిన్ను నేను స్తుతించుచున్నాను. కనుక నన్ను కరుణింపుము.

వ్యాఖ్య : రావణుడు సీత నపహరించుకొని పోవు చుండగా ఆమెను రక్షించుటకై గ్రద్దల రాజైనజటాయువు రావణునితో యుద్ధముచేసి, మరణించుటకు సిద్ధముగా ఉండెను. సీతను వెదకికొనుచు వచ్చి, రామలక్ష్మణులు కొన ఊపిరితో ఉన్న, జటాయువు ద్వారా సీతజాడను తెలిసికొనిరి. తన చేతిలో మరణింపగా, ఆ జటాయువును స్వర్గమునకు పంపుచు శ్రీరాముడు తన దివ్యత్వమును ప్రకటించినాడు.

47. శబరీదత్త ఫలాశన రామ !

అర్థము : వయోభారమును కూడ పరిగణింపక, శ్రీరామాగమమునకై వేచియుండి తాను సేకరించిన పండ్లను తినిన ఓ రామా ! నిన్ను నేను స్తుతించు చున్నాను. కనుక నన్ను కరుణింపుము.

వ్యాఖ్య : భక్తితో ఏమిచ్చినను స్వీకరింతునను తన ప్రమాణమును అమలు పరచుటకై శ్రీరాముడు శబరిని అనుగ్రహించిన ఘట్టమిది.

48. కబంధబాహూచ్ఛేదన రామ !

అర్థము : కబంధుడను రాక్షసుడు తన పొడుగైన బాహువులతో రామలక్ష్మణులనుపట్టి మ్రింగజూడగా, వాని బాహువులను ఖండించి, తాము వాని నుండి ముక్తులై, వానికి మోక్షము నిచ్చిన ఓరామా ! నిన్ను నేను స్తుతించు చున్నాను. కనుక నన్ను కరుణింపుము.

కిష్కింధాకాండము

49. హనుమత్‌సేవిత నిజపద రామ !

అర్థము: హనుమంతునిచే సేవింపబడిన పాదములు కల ఓ శ్రీరామా! నిన్ను నేను సేవించు చున్నాను. కనుక నన్ను కరుణింపుము.

వ్యాఖ్య : సీతాన్వేషణమునకై బయలుదేరిన రామ లక్ష్మణులు వానర నివాసమైన కిష్కింధానగరమును ప్రవేశింపగనే, సుగ్రీవుని దూతగా హనుమంతుడు మొట్టమొదటి సారి శ్రీరాముని దర్శించెను. ఆ ప్రథమ సమాగమముననే శ్రీరాముడు"హనుమా" అనిపేరుపెట్టి పిలువగనే ఆంజనేయుడు ఆతనికి దాసాను దాసుడై, శ్రీరాముని సేవించెను.

50. నతసుగ్రీవాభీష్టద రామ !

అర్థము : హనుమంతుని ప్రేరణము వలన సుగ్రీవుడు శరణు పొందగా తనకు ప్రణమిల్లిన ఆ సుగ్రీవునకు ఇష్టమైన భార్యను, రాజ్యమును, వాలిని గెలిచి ఇచ్చిన ఓ శ్రీరామా! నిన్ను నేను సేవించు చున్నాను. కనుక నన్ను కరుణింపుము.

51. గర్వితవాలి సంహారక రామ !

అర్థము : ఎదుట నిలబడి యుద్ధము చేయువాని బలములో సగభాగమును స్వీకరింపగల శక్తితో గర్వించి సోదరుడైన సుగ్రీవుని భార్యను, రాజ్యమును అపహరించిన వానర నాయకుడైన వాలిని చెట్టు మాటునుండి సంహరించిన ఓ రామా! నిన్నునేను స్తుతించు చున్నాను. కనుక నన్ను కరుణింపుము.

52. వానరదూతప్రేషక రామ !

అర్థము : జటాయువుద్వారా సీత వెళ్లిన దిక్కును తెలిసికొని, సుగ్రీవుని ద్వారా సీతయొక్క ఆభరణమును దర్శించి, సీతాన్వేషణమునకై నాల్గుదిక్కులకు, వానర నాయకులను, ప్రత్యేకముగా తన అంగుళీయకమును ఇచ్చి, దాని వృత్తాంతమును చెప్పి, దక్షిణ దిక్కునకు హనుమదాది

వానరవీరులను పంపించిన ఓ రామా ! నిన్ను నేను స్తుతించుచున్నాను. కనుక నన్ను కరుణిం పుము.

53. హితకరలక్ష్మణసంయుత రామ !

అర్థము : సీత దక్షిణ దిశయందున్నదని తెలిసికొని ఆమెను వెదకు ప్రయత్నములో, గంపెడు దుఃఖదశలో ఉన్న శ్రీరామునకు మేలు చేయునట్టి లక్ష్మణునితో కూడియున్న ఓరామా ! నిన్ను నేను స్తుతించు చున్నాను. కనుక నన్ను కరుణింపుము.

సుందరకాండ

54. కపివరసంతత సంస్మృత రామ !

అర్థము : హనుమచే నిరంతరము స్మరింపబడిన ఓ శ్రీరామా! నిన్ను నేను స్తుతించుచున్నాను. కనుక నన్ను కరుణింపుము.

వ్యాఖ్య : ఈ నామముతో సుందరకాండ ఆరంభింప బడుచున్నది. శ్రీరాముడు సుందరుడు, సీత సుందరి, వారి కథ సుందరము. సీతను వెదికిన హనుమంతుడు సుందరుడు. హనుమంతుడు వెదికిన లంకా నగరము, అశోక వనముకూడ సుందరములే. అందు వలననే ఈ కాండకు సుందరకాండ అనిపేరు వచ్చినది. సుగ్రీవుని ఆజ్ఞచే

హనుమంతునితోను, జాంబ వంతునితోను, అంగదాదుల తోను కలసి సీతాన్వేషణ మునకై దక్షిణ దిక్కుననున్న లంకా నగమునుచేరి చిట్టచివరకు సీతను దర్శించి, ఆ వార్తను శ్రీరామునకు అందించినవాడు. హనుమంతుడు ఈ పనులను నిర్వర్తించునంత కాలము అతనిని పంపిన రాజసుగ్రీవుడు, తోటివానర వీరులందరును హనుమం తుని సంతతము స్మరించుచునే ఉన్నారు. ఇందరు ఇన్ని విధముల హనుమంతుని స్మరించుననందున ఆ హనుమం తుడు తాను బయలుదేరిన కార్యము, నిర్విఘ్నముగా నెరవేరి, తత్ఫలముగా సీతాదర్శనము కావలెనని తన ప్రభువగు శ్రీరామచంద్రుని సంతతము స్మరించినాడు.

55. తద్గతివిఘ్న ధ్వంసక రామ !

అర్థము : హనుమకు కార్యసిద్ధిని కలిగించిన ఓ శ్రీరామా! నిన్ను నేను స్తుతించుచున్నాను. కనుక నన్ను కరుణింపుము.

వ్యాఖ్య : సీతాన్వేషణమునకై బయలుదేరిన హను మంతుడు సీతాదర్శనము చేయులోపుగా 4 ఆటంక ములు ఏర్పడినవి అవి 1. నిరాలంబమైన ఆకాశమున సుమారు నూరు యోజనములు సముద్రమార్గమును దాటవలసి

వచ్చెను. హనుమంతుడు దీనిని ధృతితో= ధైర్యముతో దాటెను. ఆ ధైర్యము నిచ్చినవాడు శ్రీరా ముడే. 2. మైనా కుడు – కాలవిలంబనము చేయు విఘ్నమును, విశ్రాంతి తీసుకొనవలెనను ఆశను, గౌరవమందుకొను ఆశను, విఘ్నముగా కల్పించినాడు. దానిని శ్రీరామానుగ్రహముచే హనుమ తన దృష్టితో అధిగమించినాడు. లక్ష్యసాధనమే దృష్టి. "అది విశ్రాంతి గౌరవాదులవైపురాదు" అని ముందుకు సాగినాడు. 3. సురస–ఇది హనుమను మ్రింగి విఘ్నమును కలిగించు జూచినది. దీనిని తన మతి (జ్ఞానము)తో అధిగమించెను. 4.సింహిక–ఇది చ్ఛాయా గ్రాహకశక్తి కలదై, హనుమయొక్క నీటిలో ప్రతిబింబించు చున్న నీడనుబట్టి క్రిందికి దిగలాగి, విఘ్నమును కలిగిం చెను. దీనిని తన దాక్ష్యము (సామర్థ్యము)తో హనుమ అధిగ మించెను. హనుమకు ఆయా శక్తులనిచ్చి విఘ్నము లను ధ్వంసము చేసినది శ్రీరాముని అనుగ్రహశక్తియే.

56. సీతాప్రాణాధారక రామ !

అర్థము : సీత ప్రాణములకు ఆధారమైన ఓ శ్రీరామా! నేను నిన్ను స్తుతించుచున్నాను. కనుక నన్ను కరుణింపుము.

వ్యాఖ్య : తననుఅశోకవనమున బంధించి, "నన్ను వివాహము చేసికొమ్మ"ని రావణుడు నిర్బంధించు చుండగా సీత తనజడనే ఉపయోగించి ఉరివేసి కొని మరణింప దలచెను. ఆసమయమునకే హనుమ అచ్చటికిచేరి శ్రీరామ కుశలవార్తను తెలిపి, సీతను ఆ ప్రయత్నము నుండి విర మింపజేసెను. శ్రీరామకథను ఆ క్షణమున ఆ సీత విన కున్నచో మరణించి యుండెడిది. కనుక ఆరామకథ సీతా ప్రాణాధారకమైనది.

57. దుష్టదశాననదూషిత రామ !

అర్థము : దుష్టుడైన రావణునిచే దూషింపబడిన ఓ శ్రీరామా ! నిన్ను నేను స్తుతించుచున్నాను. కనుక నన్ను కరుణింపుము.

వ్యాఖ్య : పదితలల రావణాసురుడు, సీతను అశోక వనమునందు బంధించియుంచి, ఆమె తనను వివాహ మాడుటకు అంగీకరింపనప్పుడు, ఆమె మనస్సును మార్చు టకై శ్రీరాముని, "మానవమాత్రుడనియు, భార్యను రక్షించు కొనలేని అసమర్థుడనియు, రాజ్యభ్రష్టుడనియు నిందిం చెను. మరల హనుమంతుని ఇంద్రజిత్తు బ్రహ్మాస్త్రముతో బంధించి తన సభకు తేగా, అతనితో "శ్రీరాముడు భార్యను

రక్షించుకొనలేని అసమర్థు"డని నిందించెను. భగవన్నింద దుష్టకార్యము.

58. శిష్టహనూమద్భూషిత రామ !

అర్థము : హనుమంతునిచే ప్రశంసింపబడిన ఓ శ్రీరామా! నిన్ను నేను స్తుతించుచున్నాను. కనుక నన్ను కరుణింపుము.

వ్యాఖ్య : భగవంతునిపై శ్రద్ధా భక్తులు కలిగి, అతని కార్యమునకుపయోగపడువాడు శిష్టుడు. అట్టి శిష్టుడైన హనుమంతునిచే శ్రీరాముడు ప్రశంసలతో రావణుని వద్ద అలంకరింపబడినవాడు.

59. సీతావేదితకాకావన రామ !

(కాకప రామ)

అర్థము : సీతమ్మచేత అనుగ్రహము చూపబడిన కాకాసురుని రక్షించిన ఓ శ్రీరామా ! నిన్ను నేను స్తుతించు చున్నాను. కనుక నన్ను కరుణింపుము.

వ్యాఖ్య : సీతారాములకు మాత్రమే తెలిసిన, కాకా సుర వృత్తాంతమును శ్రీరాముడు హనుమకు చెప్పగా, తాను రామదూత అని సీతను నమ్మించుటకు హనుమ ఆ వృత్తాంతమును సీతకు చెప్పెను.

60. కృతచూడామణిదర్శన రామ !

అర్థము : చూడామణిని చూచినంతనే సీతను చూచి నట్లుగా భావించిన ఓ శ్రీరామా, నేను నిన్ను స్తుతించు చున్నాను. కనుక నన్ను కరుణింపుము.

వ్యాఖ్య : లంకలో నున్న సీతను చూచి అశోకవన మును ధ్వంసముచేసి, రావణుని దర్శించి, లంకను దహించి మరల శ్రీరాముని సమీపించి, హనుమ సీతను చూచివచ్చుటకు, ఆనవాలుగా ఆమె ఇచ్చిన చూడా మణిని శ్రీరామునకిచ్చెను.

61. కపివరవచనాశ్వాసిత రామ !

అర్థము : "దృష్టా సీతామయా" సీతను నేను చూచి వచ్చితిని అను వానర నాయకుడైన హనుమంతుని మాటచే ఊరడిల్లిన ఓ శ్రీరామా ! నేను నిన్ను స్తుతించు చున్నాను. కనుక నన్ను కరుణింపుము.

యుద్ధకాండము

62. రావణనిధనప్రస్థిత రామ !

అర్థము : రావణసంహారమునకై లంకకు బయలు దేరిన ఓ శ్రీరామా ! నేను నిన్ను స్తుతించుచున్నాను. కనుక నన్ను కరుణింపుము.

వ్యాఖ్య : హనుమంతుని ద్వారా సీతలంకలో ఉన్న దన్న వార్తను రూఢిపరుచుకొని, హనుమత్కృత రామ పరాక్రమ వర్ణనమును రావణు డంగీకరింపకపోగా, ఇక తప్పని సరియైన పరిస్థితిలో రావణ సంహారమునకు శ్రీరా ముడు బయలుదేరెను.

63. వానరసైన్యసమావృత రామ !

అర్థము : వానరసైన్యముతోకూడి వారి మధ్య నుండి యుద్ధమునకు బయలుదేరిన ఓ శ్రీరామా! నేను నిన్ను స్తుతించుచున్నాను. కనుక నన్ను కరుణింపుము.

వ్యాఖ్య : యుద్ధమునకు శ్రీరాముడు సన్నద్ధుడు కాగా, సుగ్రీవుని వానరసైన్యమంతయు అతని ఆజ్ఞచే రాముని వెంట యుద్ధమునకు నడువసాగినది.

64. శోషితసరిదీశార్థిత రామ !

అర్థము : సముద్రునిచే ప్రాణరక్షణకై ప్రార్థింప బడిన ఓ శ్రీరామా! నేను నిన్ను స్తుతించుచున్నాను కనుక నన్ను కరుణింపుము.

వ్యాఖ్య : యుద్ధమునకు సిద్ధమై శ్రీరాముడు లంకకు జేరుటకై దక్షిణదిశగా సాగుచు సముద్రతీర మును చేరెను. అచ్చట మూడురోజులపాటు దర్భశయనమున పరుండి,

